

# శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు వార్త

## స్థలం ఇచ్చి పాతికేళ్లు.. నిర్మాణం ఎప్పుడో




**కోవూరు, సెప్టెంబరు 7 ప్రభాతవార్త :** కోవూరులోని తహసీల్దార్ కార్యాలయ ప్రాంగణంలో 1998-2000 సంవత్సరంలో అప్పటి తహసీల్దార్‌గా పనిచేస్తున్న వి. వెంకటసుబ్బయ్య ఎక్సైజ్ శాఖ భవనానికి స్థలాన్ని జిల్లా అధికారుల ఆదేశాల మేరకు లిఖితపూర్వకంగా ఇచ్చారు. ఎక్సైజ్ శాఖకు ఈ స్థలమిచ్చి 25 సంవత్సరాలు కావస్తున్నా నేటికీ ఆ ప్రాంతంలో ఎక్సైజ్ శాఖ భవన నిర్మాణాలు చేపట్టిన దాఖలాలు లేవు. కేవలం ఆ ప్రాంతంలో ఈ స్థలం ఎక్సైజ్ శాఖకు సంబంధించింది అని బోర్డు ఏర్పాటు చేశారే తప్ప అందులో నేటికీ ఎటువంటి నిర్మాణాలు చేపట్టకపోవడం గమనార్హం. ఇప్పటికైనా సంబంధిత ఎక్సైజ్ శాఖ అధికారులు స్పందించి తాలూకా కార్యాలయ ప్రాంగణంలో ఇచ్చిన స్థలంలో నూతన భవన నిర్మాణానికి శ్రీకారం చుట్టాలని పలువురు కోరుతున్నారు. ఇప్పటికి ఎక్సైజ్ శాఖ గత 30 సంవత్సరాలుగా అద్దె చెల్లిస్తూ బాడుగ ఇంట్లోనే ఉంది తప్ప నూతన భవనం ఏర్పాటు చేసుకోవాలనే ధ్యాస వారిలో లేకపోవడం గమనార్హం.

## సోమశిల నీటిమట్టం



**అనంతసాగరం, సెప్టెంబరు 7 ప్రభాతవార్త :** మండలంలోని సోమశిల జలాశయానికి ఎగువ ప్రాంతాల నుంచి ఆదివారం సాయంత్రానికి 23182 క్యూసెక్కుల వంతునవరద ప్రవాహం నమోదైంది. జలాశయం పూర్తిసామర్థ్యం 78 టిఎంసిలు కాగా ప్రస్తుతం జలాశయం లో 68.270టిఎంసిల నీరు నిల్వ ఉంది. ఎస్ఎఫ్‌సికి 250, ఎన్ఎఫ్‌సికి 400, పెన్నా డెల్టాకు 1000, కండలేరు వరద కాలువకు 0 క్యూసెక్కులు వంతున నీటిని విడుదల చేస్తున్నారు. ప్రస్తుతం 99.247 మీటర్ల మేర నీటిమట్టం నమోదైందని జలాశయం అధికారులు తెలిపారు.

## తెలుగుదేశం హయాంలో బిసిలకు అధిక ప్రాధాన్యత

### - ఎమ్మెల్యే కాకర్ల సురేష్



**సీతారామపురం సెప్టెంబర్ 7 ప్రభాతవార్త** తెలుగుదేశం పార్టీ స్థాపించినప్పటి నుండి బిసిలకు అధిక ప్రాధన్యత ఉంటుందని ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్ అన్నారు. సీతారామపురం మండల సొసైటీ అద్యక్షులు సోమన బోయిన రాజశేఖర్‌ను నియమించబడిన సందర్భంగా ఆదివారం ఏర్పాటు చేసిన అభినందన సభలో ఆయన పాల్గొని మాట్లాడారు. ముందుగా సొసైటీ చైర్మన్ రాజశేఖర్, డైరక్టర్లు శాలువాలతో సత్కరించి సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు ముఖ్యమంత్రి నారాచంద్ర బాబు నాయుడు పాలనపై ఏంతో నమ్మకం ఉంచి కూటమి ప్రభుత్వాన్ని ఆశీర్వదించేందుకు శనివారం నిర్వహించిన భారీ ర్యాలీకు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారని వారందరికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

❖ నెల్లూరు జిల్లాలో అత్యంత వెనుకబడిన ప్రాంతమైన సీతారామపురంలోని అభివృద్ధి సంక్షేమంపై ప్రత్యేక దృష్టిని సారించమన్నారు. గడిచిన 14 నెలలలో సుమారు 60 వాటర్‌ప్లాంట్లను ఏర్పాటు చేసి దాహర్తిని తీర్చామన్నారు. ఉదయగిరి నియోజకవర్గంలో 50 కోట్లతో సిసి రోడ్లు పనులు ,12 కోట్లతో విద్యారంగం అభివృద్ధి పై ఖర్చు చేశామన్నారు. వింజమూరులో దయాలసిస్ కేంద్రం ఏర్పాటు సుమారు 6 కోట్ల రూపాయాలతో ఉదయగిరి ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి పనులనే చేయడం జరుగుతుందని అన్నారు. సీతారామపురం ఉదయగిరి మండలాల ప్రజలకు ఎంతగానో ఉపయోగ పడేలా కార్పోరేటు వైద్యం అందేలా ఉదయగిరి ప్రభుత్వ వైద్యశాలను తీర్చిదిద్దడం జరుగుతుందని అన్నారు. ఉదయగిరి ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి కమీటిలో సీతారామపురం మండల మాజీ జడ్‌పిటిసి కలివెల జ్యోతికి మెంబర్‌గా చోటు కల్పించి ఆమె సూచనలతో సీతారామపురం ప్రజలకు వైద్యసదుపా యాలు సకాలంలో అందేలా చర్యలు చేపడతామ న్నారు. రాష్ట్రంలో వైసిపి పార్టీని ప్రజలు నమ్మే పరిస్దితి లేదని రాబోయే స్దానిక ఎన్నికలలో మరోసారి వైసిపికి గట్టిగా బుద్ది చెప్పి నియోజకర్గం లోని 143 పంచాయితీలను ఎంపిటిసిలు, జడ్‌పిటిసిలను, గెలుచుకుంటామనే నమ్మకం ఉందని ఆ దిశగా ప్రతి ఒక్కరు పనిచేయాలని అన్నారు. ఈకార్యక్రమ లో మాజీ ఎమ్మెల్యే కంభం విజయరామిరెడ్డి, కూటమి నాయకులు పాల్గొన్నారు.

## వైఎస్ఆర్సిపి ఆధ్వర్యంలో అన్నదాత పోరు పోస్టర్ ఆవిష్కరణ



**నెల్లూరు రూరల్, సెప్టెంబర్ 7, ప్రభాతవార్త** నెల్లూరు రాంజీ నగర్ వైఎస్ఆర్సిపి కార్యాలయంలో ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి నగర నాయకులతో కలిసి అన్నదాత పోరు పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈనెల 9వ తేదీన రైతుల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లేందుకు వైఎస్ఆర్సిపి ఆధ్వర్యంలో చేపట్టనున్న రైతు పోరు కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్ ఇది. ఈ సందర్భంగా మాట్లాడిన చంద్రశేఖర్ రెడ్డి, రైతుల దుస్థితిని వివరించారు. కూటమి ప్రభుత్వంలో రైతులు తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. వైఎస్ రాజశేఖర్ రెడ్డి, వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ప్రభుత్వాలు రైతులకు వెన్నుదన్నుగా నిలిచి, ఉచిత విద్యుత్, రైతు భరోసా కేంద్రాలు, ప్రతి ఏడాది 13,500 రూపాయల రైతు భరోసా వంటి అనేక పథకాలతో రైతులను ఆదుకున్నారని గుర్తుచేశారు. అయితే చంద్రబాబు అధికారంలో ఉన్నప్పుడల్లా రైతులకు నష్టం తప్పలేదని మండిపడ్డారు. ప్రస్తుతం రైతులకు యూరియా అందక బ్లాక్ మార్కెట్‌కు తరలిపోతోందని, విత్తనాలు దొరకక, పంటలకు గిట్టుబాటు ధర లేక, ఎగుమతులు నిలిచిపోవడంతో రైతులు నిరాశలో ఉన్నారని పేర్కొన్నారు. ప్రతి ఎకరాకు రైతులు సుమారు 20 వేల రూపాయల నష్టం చవిచూస్తున్నారని ఆయన తెలిపారు. వ్యవసాయం లాభసాటిగా ఉంటేనే దేశ ఆర్థికాభివృద్ధి సాధ్యమని పేర్కొన్న ఆయన, రైతుల సమస్యల పరిష్కారానికి వైఎస్ఆర్సిపి కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. రైతుల సంఘీభావంతో నిర్వహించే ఈ నెల 9వ తేదీ అన్నదాత పోరు కార్యక్రమంలో రైతులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని చంద్రశేఖర్ రెడ్డి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నగర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## శ్రీవివేకానంద ఇంగ్లీషు మీడియం సిబిఎస్ఇ

### స్కూల్ నిర్మాణానికి శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి





**బుచ్చి సెప్టెంబర్ 7 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాళెం లోని తేజు డవలపర్స్ వెంచర్‌లో ఆదివారం శ్రీవివేకానంద ఇంగ్లీషు మీడియం సిబిఎస్ఇ స్కూల్ నిర్మాణానికి కోవూరు శాసనసభ్యురాలు వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి, నుడా చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి, చైర్‌పర్సన్ మోర్ల సుప్రజా మురళీ భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి మాట్లాడుతు బుచ్చిరెడ్డిపాళెం పట్టణం లో మొట్టమొదటి సారిగా సిబిఎస్ఇ ఇంటర్‌నేషనల్ స్కూల్ నిర్మాణానికి భూమి పూజ చేయడం చాలా ఆనందంగా ఉందని అన్నారు. బుచ్చిరెడ్డిపాళెం పట్టణంలో 35 సంవత్సరాలుగా నాణ్యతా ప్రమాణాలతో విద్యాభోధన చేసే శ్రీవివేకానంద ఇంగ్లీషు మీడియం స్కూల్ గురించి చాలా మంచిగా విన్నానని ఆమె ప్రశంసించారు. గత విద్యా సంవత్సరంలో 130 మంది విద్యార్థులు పదోవతరగతి పరీక్షలు వ్రాస్తే అందులో 127 మంది అత్యుత్తమ మార్కులు సాధించి పాసు కావడం అభినందనీయమని అన్నారు. శ్రీవివేకానంద ఇంగ్లీషు మీడియం స్కూల్‌లో విద్యార్థులు ఉత్తమ పౌరులుగా ఉన్నత స్థానాలను అదిరోహించాలని ఆమె ఆకాంక్షించారు. అనంతరం నుడా చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి మాట్లాడుతు శ్రీవివేకానంద ఇంగ్లీషు మీడియం స్కూల్ బుచ్చిరెడ్డిపాళెంకే పరిమితి కాకుండా నెల్లూరుకు కూడా విస్తరించాలని ఆయన కాంక్షించారు. ఇక్కడ వున్న విద్యార్థులలో ఎంతో మంది ఐపిఎస్‌లు, ఐఎఎస్‌లు, శాస్త్రవేత్తలు ,డాక్టర్లు, జవాన్లు కావాలని అన్నారు. పిల్లలందరు ముందు అమ్మానాన్నలను ప్రేమించాలని ఆయన సూచించారు. వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి కోవూరు శాసనసభ్యురాలు కావడం ఈ నియోజకవర్గం ప్రజల అదృష్టమని అన్నారు. ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, దేశంలో, రాష్ట్రంలో పేరు ఉన్న ఎంపిలలో ఒకరని అన్నారు. నెల్లూరుకి రింగ్‌రోడ్డు బుచ్చిరెడ్డిపాళెం పైనే వస్తుంది. ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి నితిన్ గట్కారి దృష్టికి తీసుకొని వెళ్లేవిధంగా ప్రశాంతమ్మ కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మొదటగా శ్రీవివేకానంద ఇంగ్లీషు మీడియం స్కూల్ విద్యార్థులు కరస్పాండెంట్ రామసుబ్బారెడ్డి నేతృత్వంలో అతిథులకు ఘనంగా స్వాగతం పలికారు. ఎ.రాజశేఖరెడ్డి, హస్వీతా దంపతులు, శ్రీకాంత్‌రెడ్డి దంపతులు పీటల పైన కూర్చుని భూమి పూజ చేశారు.

❖ ఈకార్యక్రమంలో తేజు డవలపర్స్ అదినేత శ్రీనివాసులురెడ్డి ,ఏఎంసి చైర్మన్ బెజవాడ వంశీకృష్ణారెడ్డి, సీనియర్ నాయకులు యర్రంరెడ్డి గోవర్ధన్‌రెడ్డి, వవ్వేరు బ్యాంకు చైర్మన్ దొడ్ల విజయలక్ష్మీ, దొడ్ల కోదండరామిరెడ్డి, బుచ్చిరెడ్డిపాళెం రూరల్ బ్యాంకు చైర్మన్ ఏటూరు శివరామకృష్ణారెడ్డి, బుచ్చి పట్టణవైస్ చైర్‌పర్సన్ యరటపల్లి శివకుమార్‌రెడ్డి, కమలాకర్‌రెడ్డి, మోర్ల మురళీ, ఎంపిపి మన్నెపల్లి శ్రీనివాసులు, బుచ్చి అర్బన్ అద్యక్షులు గుత్తా శ్రీనివాసులు, గౌరవాద్యక్షులు టంగుటూరు మల్లికార్జునరెడ్డి, తెలుగు యువత నాయకులు వింజం మహేష్‌నాయుడు, ఇప్పగుంట సుధాకర్‌రెడ్డి, మహేష్‌నాయుడు, రేబాల నాయకులు శ్రీనివాసులురెడ్డి, రిటైడ్ వార్డన్ పెంచలరెడ్డి, బిజెపి మండల పార్టీ అద్యక్షులు మనోహర్‌రెడ్డి, బుచ్చి రూరల్ బ్యాంకు డైరక్టర్ మాచవరం శ్రీనివాసులు పలువురు టిడిపినాయకులు, బిజెపి నాయకులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## ఆధార్ కార్డు లేని ఎస్టీ కులస్తుల కోసం ప్రత్యేక ఆధార్ క్యాంపులు ఎమ్మెల్యే ఇంటూరి



**కందుకూరు, సెప్టెంబర్ 7, ప్రభాతవార్త:** కందుకూరు నియోజకవర్గంలో ఆధార్ కార్డు లేని ఎస్టీ కులస్తుల కోసం 6 రోజులపాటు ప్రత్యేక ఆధార్ క్యాంపులు నిర్వహించనున్నట్లు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు తెలిపారు. ఆధార్ కార్డు లేని ఎస్టీ సోదరులు, సోదరీమణులు ఈ అవకాశాన్ని వినియోగించుకుని కొత్తగా ఆధార్ కార్డులు పొందడం ద్వారా ప్రభుత్వం అందిస్తున్న పథకాల ప్రయోజనాలు పొందగలరని ఆయన సూచించారు. ఈనెల 8 నుండి13 వరకు నియోజకవర్గ వ్యాప్తంగా స్పెషల్ ఆధార్ క్యాంపులను ఎస్టీల కొరకు నిర్వహించబడునని ఆధార్ కార్డు లేని ఎస్టీ సోదర సోదరీమణులు ఈ క్యాంపు ల ద్వారా చేసుకోవాలని ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు తెలిపారు.

## మంత్రి ఆనంను కలిసిన చేజర్ల నేతలు





**చేజర్ల సెప్టెంబర్ 7 ప్రభాతవార్త** రాష్ట్ర దేవాదాయ ధర్మదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డిను తాడేపల్లి మంత్రి క్యాంప్ కార్యాలయంలో ఆదివారం కలిసిన చేజర్ల మండలం టిడిపి నేతలు షేక్ సల్మాసిరిన్. రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పోరేషన్ డైరక్టర్‌గా నియమితులైన సందర్భంగా మంత్రికి పూల బొక్కే అందజేసి శాలువాలతో సన్మానించి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మాజీ ఎంపిపి అన్నలూరు శ్రీనివాసులునాయుడు, తెలుగుదేశం పార్టీ సీనియర్‌నాయకులు మాజీ ఎంపిపి రావి పెంచలరెడ్డి, తెలుగుదేశం పార్టీ ఆత్మకూరు నియోజకవర్గం సీనియర్ నాయకులు కొమ్మి సిద్దుల నాయుడు, తెలుగుదేశం పార్టీ మండల టిడిపి అద్యక్షులు షేక్ సిరాజుద్దీన్, తెలుగుదేశం పార్టీ మండల ప్రధాన కార్యదర్శి తలపనేని జయంతులు నాయుడు, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు జిల్లా బిసి ఉపాధ్యాక్షులు చీర్ల వెంకటేశ్వర్లు, తెలుగుదేశం పార్టీ నాయకులు పుట్టుపల్లి ఎంపిటిసి సభ్యులు షేక్ మస్తాన్, భారత్ మహాసేన అద్యక్షులు జువ్విగుంట బాబు, తెలుగుదేశం పార్టీ నాయకులు కొమ్మి ప్రసాద్‌నాయుడు, వడ్లమూడి వెంకటేశ్వర్లునాయుడు, మారంరెడ్డి సుధాకర్‌రెడ్డి, చిరుమామిళ్ళ రామానాయుడు, రాజాల ఆదినారాయణరెడ్డి, తూర్పుపల్లి మాజీ ఎంపిటిసి సభ్యులు తియ్యబిండి వెంకటేశ్వర్లు అయితే మహేష్‌బాబు, వేమన చంద్రమౌళి చౌదరి, నల్లపాళెం పెంచలయ్య, చిత్తలూరు శ్రీనివాసులు, మైనార్టీ నాయకులు షేక్.సాధిక్, షేక్.సుభాని, షేక్ .రహిమాన్, షేక్ దావూద్, షేక్ లతీప్, బాంబే షేక్ సుల్తాన్, పాల్గొన్నారు. అలాగే వీరితో పాటు చేజర్ల మండలంలోని అనేక గ్రామాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నెల్లూరు నుండి బుచ్చి మీదుగా రింగు రోడ్డు

### - నుడా చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులరెడ్డి



**బుచ్చి సెప్టెంబర్ 7 ప్రభాతవార్త** నెల్లూరు నుండి బుచ్చిరెడ్డిపాళెం మీదుగా రింగు రోడ్డు వస్తుందని నుడా చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి తెలిపారు. బుచ్చిరెడ్డిపాళెంలోని శ్రీ వివేకానంద ఇంగ్లీషు మీడియం స్కూల్ సిబిఎస్ఇ స్కూల్ ప్రారంభోత్సవ సభలో ఆయన మాట్లాడుతు బుచ్చిరెడ్డిపాళెం పట్టణానికి మంచి భవిషత్యు వుందని అన్నారు. నెల్లూరు నుండి బుచ్చిరెడ్డిపాళెం మీదుగా రింగు రోడ్డు వస్తే ఈ ప్రాంతం ఎంతో అభివృద్ధి చెందుతుందని అన్నారు.

## మంచి రోజులు వస్తాయ్

### - కార్యకర్తలకు అండగా ఉంటా.. - మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి



**ముత్తుకూరు, సెప్టెంబర్ 7, ప్రభాతవార్త** మంచి రోజులు వస్తాయ్ కార్యకర్తలకు అండగా ఉంటానని వైసిపి జిల్లా అధ్యక్షులు, మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి అన్నారు. ఆదివారం ముత్తుకూరు మండలంలోని పొట్టెంపాడు గ్రామంలో మాజీ సర్పంచ్ పల్లెం రెడ్డి జనార్ధన్ రెడ్డి సతీమణి విజితమ్మ అనారోగ్యంతో బాధపడుతున్న విషయం తెలుసుకుని ఆదివారం ఆ కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం కార్యకర్తలతో మాట్లాడుతూ 2029లో ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డిని చేసుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని కార్యకర్తలకు సూచించారు. కార్యకర్తలకు ఏ సమస్య వచ్చినా అండగా ఉంటానని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ మెట్టా విష్ణువర్ధన్ రెడ్డి, వెంకటశేషయ్య, జడ్పిటిసి బందెల వెంకటరమణయ్య, బషీర్, అగ్ని, జమిల్, వైసిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాద బాధితులకు నగదు రహిత చికిత్స పథకం వరం-చేజర్ల

**నెల్లూరు, సెప్టెంబర్ 7, ప్రభాతవార్త-**వైద్యం రోడ్డు ప్రమాదం చోటుచేసుకున్న సమయంలో సకాలంలో వైద్యం అందక దేశ వ్యాప్తంగా వేలాది మంది చనిపోతున్నారు, సుప్రీం కోర్టు ఆదేశాల మేరకు రోడ్డు ప్రమాద బాధితులకు తక్షణ చికిత్స కోసం నగదు రహిత చికిత్స పథకాన్ని అందుబాటులోకి తెచ్చిన కేంద్ర ప్రభుత్వం, ఈ పథకం వలన రోడ్డు ప్రమాద బాధితులకు గోల్డెన్ అవర్లో చికిత్స కొరకు రూ.1.5 లక్షల వరకు ఉచిత వైద్య సేవలు దేశంలో ఏ హాస్పిటల్‌లో అయిన చికిత్స పొందే అవకాశం ఉందని, కేంద్ర ప్రభుత్వం తెచ్చిన ఈ పథకం రోడ్డు ప్రమాద బాధితులకు వరం లాంటని తెలుగుదేశం పార్టీ నెల్లూరు పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి చేజర్ల వెంకటేశ్వర్లు రెడ్డి అన్నారు. నెల్లూరులోని జిల్లా తెలుగుదేశం పార్టీకార్యాలయంలో ఏర్పాటు చేసిన పత్రికా విలేకర్ల సమావేశంలో తెలుగుదేశం పార్టీ నెల్లూరు పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి చేజర్ల వెంకటేశ్వర్లు రెడ్డి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం గణాంకాల ప్రకారం ప్రతి సంవత్సరం దాదాపుగా 6.80 లక్షల రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయి. ఈ ప్రమాదాలు వలన దాదాపు 3.72 లక్షల మరనాలు సంభవిస్తున్నాయి. ప్రమాదం జరిగిన వెంటనే బాధితులకు సకాలంలో చికిత్స అందిస్తే కొన్ని ప్రాణాలు కాపాడే అవకాశం ఉంది. ప్రమాదం జరిగిన సమయంలో వైద్యానికి అవసరమైన నగదు వారి దగ్గర ఉండకపోవచ్చు. అంతే కాకుండా ప్రమాదం జరిగిన వ్యక్తి తన వివరాలు చెప్పే పరిస్థితి కూడా ఉండకపోవచ్చు. అందువలన వారి కుటుంబ సభ్యులకు ప్రమాద విషయం తెలియక, చికితకు అవసరమైన నగదు లేక చాలా మంది ప్రాణాలు కోల్పోతున్నారు. ఈ తరుణంలో రోడ్డు ప్రమాద బాధితులకు గోల్డెన్ అవర్‌లో ఉచిత చికిత్స అందించేలా చట్టం తేవాలని సుప్రీం కోర్టు కేంద్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది. సుప్రీం కోర్టు ఆదేశాల మేరకు కేంద్ర ప్రభుత్వం రోడ్డు ప్రమాద బాధితుల నగదు రహిత చికిత్స పథకం 2025 ను రూపొందించింది. ఈ పథకం కింద రోడ్డు ప్రమాదం చోటు చేసుకొన్న సమయంలో గాయపడిన వారికి రూ.1.5 లక్షలు వరకు వైద్య చికిత్సలు ఉచితంగా అందనున్నాయి. మోటార్ వాహనం కారణంగా ఏ రహదారిలో ప్రమాదానికి గురైన ఈ పథకం వర్తిస్తుంది. ప్రమాదం జరిగిన నాటి నుంచి ఏడు రోజులు దాకా ఉచిత వైద్యం అందుతుంది. ఈ పథకం కింద ప్రమాదానికి గురైనా వారికి దగ్గర్లో ఉన్న హాస్పిటల్‌లో చికిత్స అందించాల్సి ఉంటుంది. ఆ హాస్పిటల్ అవసరమైన సేవలు అందుబాటులో లేకపోతే ఆ హాస్పిటల్ వారే రవాణా ఏర్పాట్లు చేసే వేరే హాస్పిటల్‌కు తరలించారు. బాధితుడు డిశ్చార్జి అయిన తరువాత వైద్య సేవల బిల్లును పోర్టల్‌లో అప్లోడ్ చేస్తే నేషనల్ హెల్త్ అథారిటి వారికి బిల్లులు చెల్లిస్తుంది. పోలీసులు, హాస్పిటల్స్, రాష్ట్ర ఆరోగ్య సంస్థలు సమన్వయంతో ఈ కార్యక్రమానికి నేషనల్ హెల్త్ అథారిటి అమలు చేస్తోంది. ఈ పథకం రోడ్డు ప్రమాద బాధితులకు వరం లాంటిది. దీని వలన అనేక విలువైన ప్రాణాలు కాపాడబడ్డాయి. ప్రమాద బాధితులకు తక్షణ ఉచిత నగదు రహిత చికిత్స అందించే రోడ్డు ప్రమాద బాధితుల నగదు రహిత చికిత్స పథకం 2025 ను ప్రవేశపెట్టిన కేంద్ర ప్రభుత్వంకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. అదే విధంగా ఈ పథకం గురించి అందరికి అవగాహన కల్పించడంతో పాటు అన్ని హాస్పిటల్స్‌కు ఖచ్చితమైన ఆదేశాలు ఇచ్చి ఈ పథకాన్ని అమలు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.



## నూతన వధువును ఆశీర్వదించిన ఎమ్మెల్యే కాకర్ల

– సామాన్య కార్యకర్త వివాహ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే కాకర్ల సురేష్



**ఉదయగిరి, సెప్టెంబర్ 7, ప్రభాతవార్త :** ఉదయగిరి మండల కేంద్రంలోని దిలావర్ బావి వీధి నందు టీడీపీ సామాన్య కార్యకర్త అయినటువంటి షేక్ నూరుల్లా కుమార్తె వివాహ వేడుకలలో ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్ పాల్గొని నవవధువును ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు, కార్యకర్తలు, బంధుమిత్రులు తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి చేయలేకనే ఆరోపణలు-మాజీ సర్పంచ్



**వింజమూరు, సెప్టెంబర్ 7, ప్రభాతవార్త :** వింజమూరు మండలం ఏకిస్తీపురం పంచాయతీ సర్పంచ్ డి.రమణారెడ్డి గ్రామ పంచాయతీ అభివృద్ధి చేయలేక తను అభివృద్ధిని అడ్డుకుంటున్నాని నిరాధారమైన ఆరోపణలు చేస్తున్నారని మాజీ సర్పంచ్ చాట్ల కృష్ణారెడ్డి పేర్కొన్నారు. ఆయన విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ చింతలపాలెం గ్రామంలోని వడ్డిపాలెంలో గడిచిన మూడు నెలల నుండి తాగునీటి సమస్య నెలకొని ఉందని, ఆ ప్రాంత వాసులకు తాగునీటి అవసరాలు తీర్చాల్సిన సర్పంచ్ ఆ పని చేపట్టపోగా తాను సాగు చేసుకుంటున్న వ్యవసాయ భూమిలో బోరు సమీపంలో బీసీ కాలనీ వాసులకు తాగు నీరు ఇవ్వాలని సాకుతో కక్ష సాధింపులో భాగంగా తన వ్యవసాయ బోరు సమీపంలో బోరు వేయాలని చూడడంతో తాను వ్యతిరేకించాను తప్ప బీసీ కాలనీ వసాఉలకు నిజంగా తాగునీరు ఇవ్వాలనుకుంటే ఊరు విశాలమైందని ఎంతో ప్రభుత్వ భూమి కలిగి ఉందని అనేక ప్రాంతాలలో బోరు వేసే అవకాశం ఉన్నప్పటికి వ్యక్తిగతంగా తనను ఇబ్బంది పెట్టాలని కాలనీ వాసుల్లో తాను అడ్డుకుంటున్నానని చెప్పాలని ఉద్దేశంతో సర్పంచ్ తాగునీటి సమస్యను రాజకీయం చేస్తూ ఆ కాలనీ వాసులను ఇబ్బందులు పెడుతున్నాడు తప్ప చిత్తశుద్ధితో పని చేయలేదన్నారు. తాత్కాలికంగా ఆ ప్రాంత వాసుల తాగునీటి కష్టాలు తొలగించేందుకు సమీపంలోని తన బంధువుల నివాసంలోని బోర్లకు మోటార్లు బిగించుకుని పైపులైన్ వేసుకొని తాగునీటి సమస్య పరిష్కరించాలని తాను కూడా ఎంపీడీఓ దృష్టికి గతంలోనే తేవడం జరిగిందన్నారు. ఎందుకో అధికారులు కూడా ఆ దిశగా ప్రయత్నం చేయలేదన్నారు. అలాగే ఎస్టీ కాలనీకి పది లక్షల రూపాయలు నిధులు సీసీ రోడ్లు ఏర్పాటుకు మంజూరు అయితే ఇప్పటికి కూడా రోడ్లు ఏర్పాటు చేయలేదన్నారు. రోడ్ల నిర్మాణం కూడా తానే ఆపానని అబద్దపు ప్రచారం చేస్తున్నాడన్నారు. అలాగే ఉపాధి హామీ కూలీలు కొత్త జాబ్ కార్డు కావాలన్నా ఇంకా ఏదైనా సమస్య వచ్చిన తనకు నచ్చనీ వారిపై కక్ష కట్టి సర్పంచ్ సంతకం పెట్టకుండా అనేక ఇబ్బందులకు గురి చేస్తున్నాడని ఈ విషయం ప్రజలకు తెలుసన్నారు. తాను కొన్ని దశాబ్దాలుగా పంచాయతీ పరిధిలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాలకు చెందిన వారికి ప్రతి పనిలో చేదోడుగా వాదోడుగా ఉంటున్నారని తెలిపారు. గతంలో కూడా గ్రామంలో తాగునీటి సమస్య తలెత్తినప్పుడు తాను ట్యాంకర్ ద్వారా అధికారులు చెప్పిన మాట ప్రకారం నీరు సరఫరా చేశానని కానీ నాకు ఎలాంటి బిల్లులు మంజూరు చేయకపోవడంతో అధికారులు చుట్టూ తిరిగి చివరికి వదిలేశానన్నారు. ఇప్పటికైనా సర్పంచ్ తనపై ఆరోపణలు చేయకుండా ఆ కాలనీ వాసుల తాగునీటి సమస్య పరిష్కరించాలని ఆయన సూచించారు.

## నేడు ఉచిత వైద్య సలహా శిబిరం

**బిట్రగుంట సెప్టెంబర్ 7 ప్రభాతవార్త:** మండల కేంద్రమైనబోగోలులో ఈనెల 8 వ తేది సోమవారం బోగోలు పంచాయతీ కార్యాలయం వద్ద నెల్లూరు నారాయణ మెడికల్ కాలేజీ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య సలహా శిబిరం నిర్వహిస్తున్నట్లు హాస్పిటల్ పిఆర్ఓ అనుదీప్ తెలిపారు. ఈ శిబిరం లో సాధారణ వ్యాధులు, కీళ్ళు, ఎముకుల వ్యాది నిపుణులు, చర్మ, కంటి, చిన్న పిల్లల వైద్య నిపుణులు పాల్గొంటారని కావున ఈ అవకాశం ను సద్వినియోగం చేసుకోవాలని, అవసరం అయితే ఆపరేషన్ కోసం తమ వాహనం ద్వారా ఉచితంగా తీసుకుని వెళ్లి ఆరోగ్యశ్రీ ద్వారా చికిత్స చేస్తామని తెలిపారు.

## జువ్వలదిన్నె జాడగోగుల మధ్య మృతదేహం లభ్యం

**బిట్రగుంట సెప్టెంబర్ 7 ప్రభాతవార్త:** బోగోలు మండలం ముంగమూరు పంచాయతీ లోని జువ్వలదిన్నె జడగోగుల మధ్య బ్రిడ్జి వద్ద గుర్తు తెలియని మృతదేహం నీటిలో తెలియడుతుండగా గ్రామస్తులు బిట్రగుంట ఎస్ ఐ ప్రభాకర్ కు పిర్యాదు చేశారు. ఈ సమాచారం ను ఉన్నతదికారుల దృష్టికి తీసుకెళ్లి మృతదేహాన్ని శవపరీక్ష నిమిత్తం కావలి ఏరియా వైద్య శాలకు తరలించి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## రాంబాబుని ఘనంగా సన్మానించిన ఉపాధ్యాయులు



**కందుకూరు,సెప్టెంబర్ 07,ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎడ్యుకేషన్ అండ్ వెల్ఫేర్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ గా నియమితులైన పోకూరు రాంబాబు ను ఆదివారం వారి నివాసమందు ఉపాధ్యాయు లు ఘనంగా సన్మానించారు. కందుకూరి సుబ్బనాచారి, సంగా మహేంద్ర, చల్లా బ్రహ్మయ్య, వేమా వెంకటేశ్వర్లు,చంద్రశేఖర్ లు అభినందనలు తెలియజేశారు. వారు మాట్లాడుతూ విద్య అభివృద్ధిలో క్రియాశీలకంగా ఉండాలని అన్నారు.రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఆధ్వర్యంలో విద్యాశాఖ ఉన్నతంగా పనిచేస్తుందని ప్రాథమిక స్థాయిలో పునాది అక్షరాస్యత, సంఖ్యా భావనలు, రెమిడీయల్ టీచింగ్ ద్వారా అభ్యసన సామర్థ్యాలు, విద్యా లక్ష్యాలు, సాధించాలని ఈ సందర్భంగా రాంబాబు తెలియజేశారు.

## ఆధార్ కార్డు లేని ఎస్టీ కులస్తుల కోసం ప్రత్యేక ఆధార్ క్యాంపులు ఎమ్మెల్యే ఇంటూరి



**కందుకూరు, సెప్టెంబర్ 7, ప్రభాతవార్త:** కందుకూరు నియోజకవర్గంలో ఆధార్ కార్డు లేని ఎస్టీ కులస్తుల కోసం 6 రోజులపాటు ప్రత్యేక ఆధార్ క్యాంపులు నిర్వహించనున్నట్లు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు తెలిపారు. ఆధార్ కార్డు లేని ఎస్టీ సోదరులు, సోదరీమణులు ఈ అవకాశాన్ని వినియోగించుకుని కొత్తగా ఆధార్ కార్డులు పొందడం ద్వారా ప్రభుత్వం అందిస్తున్న పథకాల ప్రయోజనాలు పొందగలరని ఆయన సూచించారు. ఈనెల 8 నుండి13 వరకు నియోజకవర్గ వ్యాప్తంగా స్పెషల్ ఆధార్ క్యాంపులను ఎస్టీల కొరకు నిర్వహించబడునని ఆధార్ కార్డు లేని ఎస్టీ సోదర సోదరీమణులు ఈ క్యాంపు ల ద్వారా చేసుకోవాలని ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు తెలిపారు.

## కర్నాటి సుబ్బారావు మృతి



**కావలి, సెప్టెంబర్ 07, ప్రభాతవార్త:** ఆర్యవైశ్య సంఘం మాజీ కార్యదర్శి, ఆనంద సాయి సేవా సొసైటీ భజన మందిర నిర్మాణ కమిటీ సెక్రటరీ, తెలుగుదేశం పార్టీ వీరాభిమాని కర్నాటి సుబ్బారావు(సప్తగిరి సుబ్బారావు)67 శనివారం రాత్రి మృతి చెందడం జరిగింది ఆయన పార్థివదేహానికి పలువురు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు వారి పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని మనసారా కోరుకోవడం జరిగింది కర్నాటి సుబ్బారావు విపత్తుల సమయంలో ఎన్నో సేవా కార్యక్రమాలను చేపట్టడం జరిగింది, ట్రాఫిక్ పోలీసులకు టోపీలు కళ్లద్దాలు తదితర వస్తువులను అందజేయడమే కాకుండా కరోనా సమయంలో మాస్కులను తదితర సేవా కార్యక్రమాలు చేపట్టడం జరిగింది.

## విద్యా సమస్యలను పరిష్కరించకపోగా, విద్యార్థులపై జులుం ప్రదర్శించడం గర్హనీయం.కావలి ఉమెన్ ఫోర్స్ సభ్యులు

**కావాలి, సెప్టెంబర్ 07, ప్రభాతవార్త:** నాటి యువగళం పాదయాత్రలో ప్రస్తుత విద్యా మంత్రి లోకేష్ బాబు విద్యార్థులకు ఇచ్చిన హామీలలో ఒక్కటి కూడా నెరవేర్చకపోవడంతో దశలవారీగా విద్యార్థులు ఉద్యమం చేపట్టినా ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరించడంతో భారత విద్యార్థి సమాఖ్య ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో విద్యార్థులు తేదీ 06/09/2025 న విజయవాడలో నిర్వహించిన చలో విజయవాడ ర్యాలీ నిర్వహించడం జరిగిందని కావలి ఉమెన్ ఫోర్స్ సభ్యులు సి.శారద, ఇ.లావణ్య ,షేక్ ఫాతిమా, పార్వతి శంకర్, సుజాత, ఎస్ కే, బుష్రా లు ఆదివారం ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు.రాష్ట్ర నలుమూలల నుండి వచ్చిన విద్యార్థులు విజయవాడ బిసెంట్ రోడ్డు కు చేరుకున్నారన్నారు. అక్కడి నుండి ధర్నా చౌక్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారన్నారు. అక్కడి నుండి యువగళంలో హామీలను గుప్పించి మరచిన విద్యా మంత్రి నారా లోకేష్ బాబు ఇంటికి ర్యాలీ గా వెళుతుండగా ధర్నా చౌక్ వద్ద పోలీసులు విద్యార్థులపై జులుం ప్రదర్శిస్తూ విద్యార్థులపై విరుచుకు పడ్డారన్నారు విద్యార్థినులను బలవంతంగా ఈడ్చుకెళ్లి వాన్ లోకి తోసేశారన్నారు ఈ ఆందోళనలో పాల్గొన్న మాజీ ఎంఎల్సీ లక్ష్మణరావు దీనిపై దిగ్భ్రాంతి వ్యక్తం చేశారన్నారు.15 నెలలు కావస్తున్నా ఇచ్చిన హామీలను నెరవేర్చలేని కూటమి ప్రభుత్వం శాంతియుతంగా గాంధేయ మార్గంలో తమ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ తో ఆందోళన చేస్తున్న యువతను ఇలా అప్రజాస్వామికంగా అణచివేయడం దారుణమని మండిపడ్డారన్నారు. ఆందోళన తీవ్రతరం చేయకముందే ప్రభుత్వం తన మూర్ఖపు వైఖరిని వీడి, విద్యారంగం అభివృద్ధికి ఇచ్చిన హామీలన్నింటినీ అమలు చేస్తూ తక్షణమే ఆదేశాలు ఇవ్వడం తప్ప ప్రభుత్వానికి మరొక ప్రత్యామ్నాయం లేదన్నారు విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం విద్యా రంగాన్ని సజావుగా నడపాలి కానీ జులుం ప్రదర్శించడం కాదన్నారు ప్రజాతంత్ర వాదులంతా ప్రభుత్వ వైఖరిని ఖండించాలన్నారు. విద్యార్థుల న్యాయమైన డిమాండ్లను నెరవేర్చాలని ప్రభుత్వాన్ని నిలదీయాలన్నారు.

## ఉపాధి హామీ వేతనాలను తక్షణమే చెల్లించాలి.



**కావలి, సెప్టెంబర్ 07, ప్రభాతవార్త:** ఉపాధి హామీ వేతనాలను తక్షణమే చెల్లించాలని అఖిల భారత వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు తాళ్లూరు మాల్యాద్రి డిమాండ్ చేశారు అఖిలభారత వ్యవసాయ కార్మిక సంఘం కావలి మండల ఆరో మహాసభ స్థానిక శివరామ సుబ్బయ్య భవనం నందు వేముల సీతారామయ్య అధ్యక్షతన ఆదివారం జరిగినది ఈ మహాసభలో రాష్ట్ర కమిటీ సభ్యులు తాళ్లూరు మాల్యాద్రి మాట్లాడారు కావలి మండలంలో 12 వారాలు 14 వారాలు పైన ఉపాధి హామీ వేతనాలు ఇవ్వలేదని పనులకు ఉపాధి కార్మికులు రావటానికి ఇష్టపడటం లేదని తక్షణం వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేసారు. ఇప్పటికే మండలంలో వేతనాలు 307 రూపాయలు ఇవ్వాల్సి ఉండగా 150 రూపాయలు, వంద రూపాయలు మాత్రమే పడుతున్నాయని అవి కూడా సక్రమంగా చెల్లింపులు జరగడం లేదని తెలియజేశారు గతంలో ఉపాధి కూలీలకు ఇస్తున్న పే స్లిప్పులు,గడ్డపార చెలగుపార, తట్టా తదితర పనిముట్లు ఇచ్చేవారని ఇప్పటివరకు ఇవ్వలేదని అదే రకంగా దూరంగా వెళ్లినప్పుడు ఆటో చార్జీలు మంచినీళ్లు ఇచ్చేవారు ఇప్పుడు ఏమి ఇవ్వటం లేదని తక్షణం గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి పవన్ కళ్యాణ్ మాటలు ఎక్కువగా మాట్లాడుతూ ఆచరణ వచ్చేసరికి ఏమి లేకుండా ఉండటం జరుగుతుందన్నారు.ఈ మహాసభ సందర్భంగా నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది అధ్యక్షులుగా పి. సీతారామయ్య, కార్యదర్శిగా ఎం. రాధాకృష్ణయ్య మరియు ఏడుగురు తో కమిటీని ఎన్నుకోవడం జరిగినది

## కె.ఎన్ ఎం పంట తక్కువ ఖర్చుతో రైతులకు ఆదాయం కోడూరు విజయ్ కుమార్ రెడ్డి





**కొడవలూరు,సెప్టెంబర్ 7,ప్రభాతవార్త :** చిన్న, పెద్ద రైతన్నలకు తక్కువ ఖర్చుతో కె ఎన్ ఎం 7715 రకం అధిక దిగుబడులు రావడం జరుగుతుందని ఆదర్శ రైతు కోదూరు విజయ్ కుమార్ రెడ్డి తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కే ఎన్ ఎం 7715 రకం వరి పంటను మొట్టమొదటిగా పండించి ఆ ధాన్యాన్ని రాష్ట్ర వ్యాప్తంగా రైతులకు విత్తనాలు కొరకు,ప్రజలకు ఆహారానికి తరలించామన్నారు. ఈ వరి పంటరకం తెగుళ్ళ చాలా తక్కువ అని ఆయన వెల్లడించారు. తాను కొడవలూరు మండలం పెమ్మారెడ్డి పాలెం లో 20 ఎకరాలు, పాత వంగల్లు పంచాయతీలో వడ్డీ పాలెం గ్రామంలో 20, కోవూరు మండలం పాటూరు గ్రామంలో 30 ఎకరాలు ప్రతి ఏడాది 7715 కేఎన్ఎమ్ రకం పండించడం జరుగుతుంది. అలాగే తానును ఆదర్శంగా తీసుకుని ఎంతో మంది రైతులకు కూడా ఈ రకమైన పంటను తక్కువ ఖర్చుతో నాటడం అధిక దిగుబడులు రావడం రైతులు ఎంతో సంతోషంగా ఉన్నారన్నారు. కొంతమంది అధికారులు ఒక క్రాప్ మాత్రమే ఈ రకమైన పంట వేయండి జరిగిన ధైర్యం చేసుకుని రెండు పంటలు ఇదే వేయడం జరిగిందని తెలిపారు. ఈ పంట వర్షాలకు కూడా నేలకి ఒరిగిపోదని వరి క్రింద బాగా నా గట్టిదనం ఉంటుంది.

## మదీనా మస్జీద్ లో రక్తదాన శిబిరం




**కావలి, సెప్టెంబర్ 07, ప్రభాతవార్త:** మహమ్మద్ ప్రవక్త జన్మదినం సందర్భంగా కావలి పట్టణం, వైకుంఠపురంలోని మదీనా మస్జీద్ లో మెగా రక్తదాన శిబిరాన్ని ఆదివారం నిర్వహించడం జరిగింది. ఈ శిబిరాన్ని కావలి సబ్ డివిజన్ పోలీస్ అధికారి పి. శ్రీధర్ ప్రారంభించి మాట్లాడారు కేవలం ఆధ్యాత్మిక కార్యక్రమాలకే పరిమితం కాకుండా రక్తదానం వంటి సేవాకార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయం అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన వక్తగా పాల్గొన్న కరీముల్లా రక్తదాన ఆవశ్యకత, అపోహలు గురించి ప్రశాంగించారు. ప్రభుత్వం ఖాజీ, ముస్లిం ఆధ్యాత్మికవేత్త డాక్టర్ ముఫ్తి ఖలీల్ అహమ్మద్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ప్రముఖ వైద్యులు డాక్టర్ హాలీ మోలాలి, రెడ్ క్రాస్ సభ్యులు, రక్తదాత శానం హరి, పలువురు ముస్లిం విద్యావేత్తలు,కావలి రెడ్ క్రాస్ చైర్మన్ డి రవిప్రకాష్, కోశాధికారి ఆరికట్ల మధుసూదనరావు, పాలకమండలి సభ్యులు బెజవాడ ప్రసన్నకుమార్, జనిగర్ల మనోహర్, జీవిత సభ్యులు అభిసాగర్, రక్తకేంద్రం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలకు ఫెన్సింగ్ ఏర్పాటు



**వింజమూరు, సెప్టెంబర్ 7, ప్రభాతవార్త :** వింజమూరు మండలం కాటేపల్లి జడ్పీ ఉన్నత పాఠశాలకు ఫెన్సింగ్ ఏర్పాటు చేసినట్లు ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వర్లు తెలిపారు. పాఠశాలకు ఇంత వరకు ప్రహరి లేక ఎన్నో ఇబ్బందులు పడుతుంటే వారని, పాఠశాలలోకి పశువులు, జీవాలు వస్తున్నాయని, దీంతో పాఠశాల పరిసరాలు కలుషితమవుతున్నాయని అన్నారు. అందుచేత ఏ విధంగానైనా పాఠశాలలోకి పశువులు, జీవాలు రాకుండా ఏర్పాటు చేసే విధంగా చేయాలనేటువంటి ఆలోచనతో ప్రధానోపాధ్యాయుడు సూచనలతో పని చేస్తున్న ఉపాధ్యాయు సిబ్బంది, నైట్‌వాచ్మెన్ ఆర్థిక సహాయాన్ని అందించడంతో సుమారు రూ.25,000ల వ్యయంతో పాఠశాల చుట్టూ ఫెన్సింగ్‌ను ఏర్పాటు చేశారు. ప్రస్తుతం ఈ ఏర్పాటు వల్ల పాఠశాల పరిసరాలు పరిశుభ్రంగా ఉంటున్నట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల యాజమాన్య కమిటీ ఉపాధ్యాయ బృందంను అభినందించారు.

## ముత్తుకూరు ఎస్సై ప్రసాద్ రెడ్డిని సన్మానించిన బ్రహ్మదేవం టిడిపి నాయకులు



**ముత్తుకూరు, సెప్టెంబర్ 7, ప్రభాతవార్త :** ముత్తుకూరు ఎస్సైగా బాధ్యతలు చేపట్టిన ప్రసాద్ రెడ్డిని బ్రహ్మదేవం టిడిపి నాయకులు ఆదివారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా తిరుమల శెట్టి సతీష్ నాయుడు ఆధ్వర్యంలో మాజీ ఎంపిపి నన్నం దీనయ్య, మండల మైనార్టీ నాయకులు ఆలిమత్తు పల్లం గాంధీ కలిసి ఎస్ఐ ప్రసాద్ రెడ్డిను శాలువాతో సత్కరించారు. పలు విషయాలను ఎస్ఐ దృష్టికి తీసుకెళ్ళి చర్చించారు.

## జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులను పొందిన ఉపాధ్యాయులను సత్కరించిన ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి



**నెల్లూరు రూరల్, సెప్టెంబర్ 7, ప్రభాతవార్త :** నెల్లూరు రాంజీ నగర్ ఆఫీస్‌లో ఏపి వైఎస్ఆర్‌టిఏ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ, ఉపాధ్యాయిని అవార్డులు పొందిన వైఎస్ఆర్ టిఏ జిల్లా మహిళా అధ్యక్షురాలు ఎన్ శ్రీలతని, వైఎస్ఆర్టిఏ సీనియర్ సభ్యులు కెవి రమణారెడ్డిని, వైఎస్ఆర్టిఏ ట్రెజరర్ యానాదిరెడ్డిలకు తూర్పు రాయలసీమ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి అభినందనలు తెలియజేసి సత్కరించారు. ఉపాధ్యాయ వృత్తిలో వారు మరింత ఉన్నత స్థాయిలో రాణించాలని చంద్రశేఖర్ రెడ్డి ఆకాంక్షించారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయండి




**అల్లూరు,సెప్టెంబర్ 07,ప్రభాతవార్త:** ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని అల్లూరు సిపిఎం పార్టీ కార్యాలయంలో ఆదివారం సిపిఎం నాయకులు గోపసాని రమేష్ డిమాండ్ చేశారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల తొమ్మిదో తేదీ మంగళవారం నాడు సిపిఎం నేతలు. రైతు సంఘాల నేతలు గాంధీ బొమ్మ సెంటర్ నుండి కలెక్టరేట్ వరకు ప్రదర్శనగా వెళ్లి. ప్రభుత్వం వెంటనే కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని.ధాన్యం మద్దతు ధరకు కొనుగోలు చేపట్టాలని కలెక్టరేట్లో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను తెలియజేయడం జరుగుతుంది అని కావున అల్లూరు మండలం లోని రైతు సోదరులందరూ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్.కె రషీద్ పి.భాస్కర్. కే. విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## అన్నదాత పోరును విజయవంతం చేద్దాం

– 'బిజివేముల'



**అనంతసాగరం ,సెప్టెంబరు7,ప్రభాతవార్త :** అన్నదాత పోరును విజయవంతం చేద్దామని అనంతసాగరం మండల వైసిపి కన్వీనర్ బిజివేముల పిచ్చిరెడ్డి పిలుపునిచ్చారు. ఆదివారం నిర్వహించిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి విచ్చన తర్వాత రాష్ట్ర వ్యాప్తంగా అన్నదాతలు అష్టకష్టాలు పడుతున్నారని సకాలంలో యూరియా, ఎరువులు అందక క్యూ లైన్లలో అల్లాడుతున్నారని, వ్యాపారులు యధేచ్ఛగా యూరియాను బ్లాక్ మార్కెట్‌లోకి తరలించి అధిక ధరలకు అమ్ముకుంటూ సొమ్ము చేసుకుంటున్నారన్నారు. ఈ పరిస్థితులకు నిరసనగా రైతు సోదరులకు అండగా నిలుస్తూ వైఎస్ఆర్‌సిపి అధ్యక్షుడు వైఎస్‌జగన్మోహన్‌రెడ్డి ఆదేశాలతో ఆత్మకూరు నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు మేకపాటి విక్రమ్‌రెడ్డి సూచనలతో ఈనెల 9వ తేదీ మంగళవారం ఆత్మకూరు పాతబస్టాండు (గౌతంరెడ్డి మెమోరియల్ బస్టాండ్) నుండి ఆర్‌డిఒ కార్యాలయం వరకు భారీ ఎత్తున నిరసన ర్యాలీ నిర్వహిస్తామన్నారు. ఈకార్యక్రమానికి మండల రైతు సోదరులు , వైసిపి నాయకులు, కార్యకర్తలు,అభిమానులు పాల్గొని విజయవంతం చేయాలని కన్వీనర్ బిజివేముల పిచ్చిరెడ్డి పిలుపునిచ్చారు.

## అంగరంగ వైభవంగా గణేషుని తరలింపు



**ముత్తుకూరు, సెప్టెంబర్ 7, ప్రభాతవార్త :** ముత్తుకూరు మండలం పిడతా పోలూరు పంచాయతీ జంగాల కండిగ నుంచి గణేషుని విగ్రహాన్ని అంగరంగ వైభవంగా నిమజ్జనానికి తరలించారు. 11 రోజులుగా గ్రామంలో చవితి ఉత్సవాల్లో భాగంగా వినాయకునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. గణేషుని విగ్రహం ప్రత్యేక పూల అలంకరణతో ఆకట్టుకుంది. యువత ఉత్సాహంగా బోలో గణేష్ మహారాజ్‌కి జై అంటూ ఉరకలెత్తించారు. బాణా సంచాలు, తప్పెట్లు, తాళాలతో దారి పొడవునా సం దడి చేశారు. కృష్ణపట్నం తీరంలో అట్టహాసంగా నిమజ్జనం చేశారు. ఉభయకర్తలుగా మాజీ ఎంపీటీసీ సభ్యులు పెళ్లకూరు వెంకటరమణయ్య, పెళ్లకూరు వెంకటేశ్వర్లు వ్యవహరించారు.

## మేధావులు ఫోరం నగర అధ్యక్షుడిగా సుమధర్

**- 200 మంది యువతతో కలిసి ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డికి కృతజ్ఞతలు**
**- రాబోయే ఎన్నికల్లో వైఎస్ఆర్ కాంగ్రెస్ విజయం కోసం కృషి చేస్తాం - సుమధర్**



**నెల్లూరు రూరల్, సెప్టెంబర్ 7, ప్రభాతవార్త :** నెల్లూరు వైఎస్ఆర్సీపి నగర కార్యాలయంలో వైఎస్ఆర్సీపి మేధావులు ఫోరం నగర అధ్యక్షుడిగా సుమధర్ నియామకమయ్యారు. ఈ సందర్భంగా ఆయన తన అనుచరగణం, 200 మంది యువతతో కలిసి వైఎస్ఆర్సీపి సిటీ ఇంచార్జ్, ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డిని కలిసి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి సుమధర్‌కు అభినందనలు తెలిపారు. తనను గుర్తించి పార్టీ పదవి ఇవ్వడం ఎంతో సంతోషకరమని సుమధర్ ఆనందం వ్యక్తం చేశారు. రాబోయే ఎన్నికల్లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యమని, ఇందుకు తాను శక్తివంచన లేకుండా కృషి చేస్తానని చెప్పారు. అలాగే నెల్లూరు నగర నియోజకవర్గ ఎమ్మెల్యేగా పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డిని గెలిపించడం కోసం తనతో పాటు యువతంతా పనిచేస్తామని సుమధర్ స్పష్టం చేశారు.

## సింహాద్రి రావు కి రాష్ట్ర స్థాయి సేవా అవార్డు




**బిట్రగుంట సెప్టెంబర్ 7 ప్రభాతవార్త :** బోగోలు మండలం ముంగమూరు భవాని ఎడ్యుకేషనల్ సొసైటీ ఆదరణ కేంద్రం డైరక్టర్ డాక్టర్ కట్టిపల్లి సింహాద్రి రావు కు ప్రజా సంకల్ప వేదిక సంస్థ కడప శ్రీహరి డిగ్రీ కళాశాలలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో రాష్ట్ర స్థాయి ఉత్తమ సేవా పురస్కారం ప్రజా సంకల్ప వేదిక రాష్ట్ర చైర్మన్ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హైకోర్ట్ న్యాయవాది మదిరె రంగసాయి రెడ్డి చేతుల మీదుగా అందజే యడం జరిగింది ఈ సందర్భంగా రంగసాయి రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రపతి అవార్డ్ గ్రహిత డాక్టర్ సింహాద్రి రావు కు మా సంస్థ ద్వారా సేవా పురస్కారం అందించటం మా అదృష్టం గా బావిస్తున్నామని 3 దశాబ్దాల కాలంగా హెచ్ ఐవి ఎయిడ్స్ మరియు అనాథలకు అందిస్తున్న సేవలను గుర్తించి ఈ పురస్కారం అందజేశామన్నారు అవార్డ్ గ్రహిత కట్టిపల్లి సింహాద్రి రావు మాట్లాడుతూ అవార్డులు బాధ్యత పెంచుతాయని జీవితాంతం నిరాశ్రయులకు సేవ చేస్తానని ప్రజా సంకల్పవేధిక వారికి ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు

## నాసిరకంగా ఇంకుడు గుంటల నిర్మాణం



**బిట్రగుంట సెప్టెంబర్ 7 ప్రభాతవార్త :** బోగోలు మేజర్ పంచాయతీ లోని ఎంపీయుపి పాఠశాల నందు ఇంకుడు గుంటల నిర్మాణాలు నాసిరకంగా నిర్మించారు. ఒక్కొక్క ఇంకుడు గుంట నిర్మాణం కు 16 వేల రూపాయలు ఖర్చు చేశారు. వీటి నిర్మాణం నాసిరకంగా ఉండటంతో ప్రభుత్వం లక్ష్యం నెరవేరదు. కాగా మండలం లో ఎన్ని ఇంకుడు గుంటలు నిర్మించారు? వాటి నిర్మాణాల పనితీరు పైన విచారణ జరపాల్సినదిగా మండల వైసీపీ కన్వీనర్ ఎం. వీర రఘు డిమాండ్ చేశారు.

## చంద్ర గ్రహణం కారణంగా కొండ బిట్రగుంట దేవస్థానం మూత



**బిట్రగుంట సెప్టెంబర్ 7 ప్రభాతవార్త :** బోగోలు మండలం కొండ బిట్రగుంట శ్రీ ప్రసన్న వెంకటేశ్వరస్వామి దేవస్థానం సంపూర్ణ చంద్ర గ్రహణం కారణంగా ఆదివారం మూసి వేశారు. సంప్రోక్షణ అనంతరం సోమవారం ఉదయం ఆలయాన్ని తెరిచి భక్తులకు దర్శనానికి అనుమతిస్తామని కార్యనిర్వాహణ అధికారి ఆరవ. రాధాకృష్ణ తెలిపారు. కావున భక్తులు గమనించాలని కోరారు.

## గ్రహణం సందర్భంగా ఆలయాల మూసివేత



**కోవూరు, సెప్టెంబరు 7, ప్రభాతవార్త :** సంపూర్ణ చంద్రగ్రహణం సందర్భంగా ఆదివారం మధ్యాహ్నం 1 గంట నుంచి కోవూరు మండలంలో ఉన్న ప్రధాన ఆలయాలను అర్చకులు శాస్త్రోక్తంగా మూసివేశారు. గ్రహణ అనంతరం సోమవారం ఉదయం ఆలయ శుద్ధి సంప్రోక్షణ చేసిన తర్వాత మాత్రమే భక్తులకు దర్శనం ఉంటుందని ఆలయ అర్చకులు ఈ సందర్భంగా తెలిపారు.

## మీరు మారరా మీ బతుకులు ఇంతేనా



**కోవూరు, సెప్టెంబరు 7 ప్రభాతవార్త :**ఎన్నిసార్లు చెప్పినా మీ ప్రవర్తనలో మార్పు లేదు. ఇలా ఉంటే మీ బతుకులు ఎప్పుడు బాగుపడతాయంటూ కోవూరు ఎస్సై రంగనాథ్ గౌడ్ ఆదివారం ప్రత్యేక క్లాస్ పీకారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోవూరు పోలీస్‌స్టేషన్ పరిధిలో అనుమానితులుగా, కేడీలుగా, రౌడీషీటర్లుగా నమోదైన వారు ఇకనైనా తమ తీరు మార్చుకుని సమాజంలో కలిసిపోవాలన్నారు. మీరు మారితేనే మీ బతుకులు బాగుపడతాయని ఈ సందర్భంగా ఎస్సై తీవ్రస్థాయిలో హెచ్చరించారు.

## కండలేరులో 41.650 టీయంసీల నీటిమట్టం



**రాపూరు, సెప్టంబరు 7, ప్రభాతవార్త :** మండలంలోని కండలేరు జలాశయంలో ఆదివారం ఉదయం నాటికి జలాశయంలో 40 టీయంసీల నిటీ నిల్వ దాటి ప్రస్తుతం జలాశయంలో 41.650 టీయంసీల నిటిమట్టం నమెదు అయినట్లు కండలేరు అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ అనీల్ కుమార్ తెలిపారు. సోమశిల కండలేరు వరద కాలువ ద్వారా జలాశయంలోకి 10100 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో వుండగా ,జలాశయం నుండి హెడ్ రెగ్యులేటర్ ద్వారా 985 క్యూసెక్కులు, లో లేవల్ స్యూయిస్ ద్వారా 40 క్యూసెక్కులు, హైలెవల్ స్లూయిస్ ద్వారా 100 క్యూసెక్కుల చొప్పున మొత్తం 1125 క్యూసెక్కులు అవుట్ ఫ్లోగా వెలుతున్నట్లు ఆయన తెలిపారు.

## కోనలో మహా పూర్ణాహుతి, శేషవాహనోత్సవంతో ముగిసిన పవిత్రోత్సవాలు



**పెంచలకోన(రాపూరు),సెప్టంబరు7ప్రభాతవార్త :** ప్రముఖ పుణ్యక్షేత్రమైన పెంచలకోనలో శ్రీ పెనుశిల లక్ష్మీనరసింహ స్వామి వారికి నిర్వహిస్తున్న పవిత్రోత్సవాలు ఆదివారం మహా పూర్ణహుతి, శేషవాహనోత్సవంతో ముగిసాయి. ఇందులో బాగంగా ఉదయం చతుస్థానార్చన, వేద, దివ్య ప్రబంధ పారాయణలు, విశేష హోమలు నిర్వహించి వేదపండితులు వేదమంత్రోచ్చరణలతో హోమగుండంలో మాహ పూర్ణాహుతిని శాస్త్రోక్తంగా సమర్పించారు. అనంతరం స్వామి వారి మూలమూర్తలకు పాలు,పెరుగు,నెయ్యి, తేనే. పంచదార, పలు రకాలైన సుగంధ ద్రవ్యాలు, పండ్ల రసాలు, పసుపు, కుంకుమ, చందనంలతో ప్రత్యేకంగా స్నపన తిరుమంజనం(అభిషేకం), నిర్వహించారు. తదుపరి స్వామి వారిని శేషవాహనంపై వుంచి కోనలో స్వామి వారికి శేషవాహన క్షేత్రోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఉభయ కర్తలుగా కడపజిల్లా, కమలాపురం మండలం, మాచిరెడ్డిపల్లికి చెందిన పుత్తా నరసింహ రెడ్డి, సరళమ్మలు వ్యవహరించారు. పెద్ద ఎత్తున భక్తులు ఈ కార్యక్రమంలో పాల్గోని స్వామి,అమ్మవార్లను దర్శించుకోని పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఉప కమీషనర్ పోరెడ్డి శ్రీనివాసుల రెడ్డి, సినియర్ సహాయకుడు పాలవల్లి లక్ష్మీ నారాయణలు భక్తులకు కావలసిన వసతి సౌకర్యాలను పర్యవేక్షించారు. స్వామి వారి పవిత్రోత్సవాలను తిరుమల వేదపాఠశాల ఆగమశాస్త్ర పండితుడు రామానుజాచార్యులు ఆలయ ప్రధానార్చకులు గుండ్లూరు రామయ్య స్వామి, పెంచల పెంచలయ్య స్వామిల ఆధ్వర్యంలో ఆలయ ముఖ్య అర్చకులు గుండ్లూరు శశి స్వామి, మధు స్వామి, వర్ధన్ స్వామి, వెంకట బాలాజీ స్వామి, వినోధ్ స్వామి, సాయి స్వామి, నాగరాజు స్వామి, తదితరులు నిర్వహించారు.

## చంద్ర గ్రహణంతో పెంచలకోన ఆలయం మూత



**రాపూరు, సెప్టంబరు 7, ప్రభాతవార్త :** ప్రముఖ పుణ్యక్షేత్రమైన పెంచలకోనలోని శ్రీ పెనుశిల లక్ష్మీనరసింహ స్వామి వారి ఆలయాన్ని ఆదివారం చంద్ర గ్రహణం కారణంగా సాయంత్రం 3 గంటలకు మూసి వేశారు. శ్రీ పెనుశిల లక్ష్మీనరసింహ స్వామి వారి ఆలయం, శ్రీ ఆదిలక్ష్మీ అమ్మవారి ఆలయం, శ్రీ అంజనేయ స్వామి వారి ఆలయాల ప్రధాన ద్వారాలకు ఆలయ ఉప కమీషనర్ పోరెడ్డి శ్రీనివాసుల రెడ్డి స్వయంగా తాళాలు వేసి మూసి వేశారు. ఆలయాన్ని తిరిగి సోమవారం ఉదయం శుద్ధి చేసి, పూజలు నిర్వహించిన అనంతరం ఉదయం 8 గంటలకు భక్తులకు స్వామి వారి దర్శనం కల్పించనున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ సీనియర్ సహాయకుడు పాలవల్లి లక్ష్మీనారాయణ, ప్రధానార్చకులు గుండ్లూరు రామయ్య స్వామి, పెంచల పెంచలయ్య స్వామి, ముఖ్య అర్చక స్వామి గుండ్లూరు శశీ స్వామి తదితరులున్నారు.

## సంపూర్ణ చంద్రగ్రహణం సందర్బంగా ఆలయాల మూత



**బుచ్చి సెప్టెంబర్ 7 ప్రభాతవార్త :** సంపూర్ణ చంద్రగ్రహణం సందర్బంగా ఆదివారం మధ్యహ్నం ఒంటి గంట నుండి అర్చకులు ఆలయం తలుపులు శాస్త్రోక్తంగా మూసివేశారు. 8 వ తేది సోమవారం రోజు ఉదయం ఆలయం శుద్ధి చేసి,సంప్రోక్షణ,శ్రీవార్లకు నిత్య కైంకర్యములు నిర్వహించి ఉదయం 7.30 నిమిషాలకు భక్తులకు శ్రీవార్ల దర్శనం కల్పించడం జరుగుతుందని ఆలయ ఇఒ ఆర్వభూమి వెంకట శ్రీనివాసులురెడ్డి తెలిపారు.

## అంగన్‌వాడీ ఇంటర్వ్యూలు రేపే



**మర్రిపాడు, సెప్టెంబరు7, ప్రభాతవార్త :** అనంతసాగరం ఐసిడిఎస్ ప్రాజెక్ట్ పరిధిలోని మర్రిపాడు మండలంలో ఖాళీగా ఉన్న రెండు హెల్పర్ పోస్టులకు 9వ తేదీ మంగళవారం ఇంటర్వ్యూలు జరుగుతాయని అనంతసాగరం ప్రాజెక్ట్ అధికారిణి ఎం.పద్మావతి తెలిపారు. కావున దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు తమ ఒరిజనల్ సర్టిఫికేట్లతో ఆత్మకూరులో ని రెవెన్యూ డివిజనల్ కార్యాలయంలో జరిగే ఇంటర్వ్యూలకు హాజరు కావాలని పద్మావతి తెలిపారు. కావున కాల్‌లెటర్‌లు పొందిన దరఖాస్తుదారులు మంగళవారం ఉదయం 10గంటలకు ఆత్మకూరులోని ఆర్‌డిఒ కార్యాలయానికి హాజరు కావాలని ఆమె కోరారు.

## మహిమలూరులో త్రైత సిద్ధాంత భగవద్గీత ప్రచారం




**ఆత్మకూరు ,సెప్టెంబరు7,ప్రభాతవార్త :** ఆత్మకూరు మండలంలోని మహిమలూరులో త్రైత సిద్ధాంత ప్రబోధసేవా సమితి ఇందూజ్ఞానవేదిక పొదలకూరు కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ దేవుడే అవతరించి ఒక మనిషిగా జన్మిస్తే ఆయన్ను భగవంతుడంటారని అలాంటి భగవంతుడే శ్రీకృష్ణుడని ఆయన్ను మాత్రమే అందరూ దైవంగా భావించాలన్నారు. ఈకార్యక్రమంలో కమిటీ అధ్యక్షుడు జి.పెంచలనరసయ్య, కె.కార్తీక్, బి.కృష్ణయ్య, ఎం.కొండయ్య, ఇ.పెంచలయ్య, ఇ.శేషాద్రి, పి.గాయత్రి, టి.కల్పన, టి.భాగ్యమ్మ, సి.హెచ్.పద్దమ్మ, సి.హెచ్.శిరీష, ఎం.రాజమోహన్‌లు పాల్గొన్నారు.

## శివునిని సన్మానించిన నేతలు



**కోవూరు, సెప్టెంబరు 7 ప్రభాతవార్త :** జిల్లా వైసీపీ రైతు సంఘం అధ్యక్షుడిగా నియమితులైన శివుని నరసింహులురెడ్డిని కోవూరు మండల పార్టీ అధ్యక్షుడు అత్తిపల్లి అనూప్‌రెడ్డిని ఆదివారం జిల్లా వైసీపీ కల్చరల్ వింగ్ కార్యదర్శి శరాబు వెంకట సుధీర్‌కుమార్, సీతా బాలసుబ్రహ్మణ్యంలు సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రానున్న రోజుల్లో మీరు మరింత ఉన్నత పదవులు పొందాలని ఆ భగవంతుని కోరుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నేతలు వంశీ సుదర్శన్, భరత్, కమలాకర్, కార్తీక్, పురుషోత్తం, సాయి, తదితరులు ఉన్నారు.

## పినాకిని సత్యాగ్రహ గాంధీ ఆశ్రమంలో సర్వమత ప్రార్ధన




**ఇందుకూరుపేట, సెప్టెంబర్ 7 ,ప్రభాతవార్త :** మన పినాకిని సత్యాగ్రహ గాంధీ ఆశ్రమంలో కో కన్వీనర్ నెల్లూరు రవీంద్రారెడ్డి ఆధ్వర్యంలో సర్వమత ప్రార్ధన ఆదివారం జరిగింది. ఇందుకూరుపేట మండలం పల్లిపాడు గ్రామం ముందుగా స్వామి సర్వేశానంద చిన్మయా మిషన్ ఆచార్యులు హైదరాబాద్, బ్రహ్మచారి హరీష్ చైతన్య చిన్మయ మిషన్ నెల్లూరు జీవీకే ఆశ్రమ కోకన్వీనర్ నెల్లూరు రవీంద్రారెడ్డి మహాత్మాగాంధీ విగ్రహానికి ఖాదీ వస్త్రం, నూలుమాల సమర్పించారు. అనంతరం ఆశ్రమ స్థలదాత పొనక కనకమ్మ విగ్రహానికి జై భారతి హాస్పిటల్ జనరల్ మేనేజర్ గురు ప్రసాద్, సాయం బడులు శిక్షణ కార్యక్రమ నిర్వాహకులు సుబ్బారావు, ఆశ్రమ కమిటీ సభ్యులు గంపల మంజుల పట్టు వస్త్రము, నూలుమాల సమర్పించారు. అదే విధంగా మన పినాకిని సత్యాగ్రహ గాంధీ ఆశ్రమాలు సింహపురి వైద్య సేవ సమితి ట్రస్టు జయ భారతి హాస్పిటల్ నెల్లూరు వారు నిర్వహిస్తున్నటువంటి బాల సంస్కార సాయంబడి ట్యూషన్ టీచర్లకు ట్రైనింగ్ వార్షిక యోజన కార్యక్రమాలు గత మూడు నిర్వహిస్తూ శిక్షణా కార్యక్రమాలు ఆదివారంతో పూర్తయింది. ఈ కార్యక్రమంలో ఎన్నో రకాల ఆట పాటలు దేశభక్తి గేయాలు ఎన్నో ఆధ్యాత్మిక విషయాల గురించి చర్చించారు. భావి భారత పౌరులు యొక్క నడవడిక అనేది దేశానికి ఆదర్శం కావాలని పిల్లల్లో దేశభక్తి నింపేందుకు, సాయం బడుల యొక్క ముఖ్య ఉద్దేశమని తెలియజేశారు.

## వంశీరెడ్డిని మర్యాదపూర్వకంగా కలసీన జనతా ఫౌండేషన్ వ్యవస్థాపకులు



**నెల్లూరు, సెప్టెంబర్ 7, ప్రభాతవార్త -వైద్యం :** కోవూరు ఏఎంసీ చైర్మన్ బెజవాడ వంశీరెడ్డిని జనతా ఫౌండేషన్ వ్యవస్థాపకులు, ప్రముఖ న్యాయవాది దాస ప్రసాద్ ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు పులి మనోజ్ కుమార్, మురళీధర్, సుమన్, వెంకటేష్, అంకయ్య, చంద్రశేఖర్‌రెడ్డి, రవి, ప్రతాప్, ప్రేమ్‌సాగర్, ప్రతాప్, ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## 9న యూరియా కొరతకు నిరసనగా వైసిపి అన్నదాన పోరు




**సీతారామపురం సెప్టెంబర్ 7 ప్రభాతవార్త**రాష్ట్రంలో నెలకొన్న యూరియా కొరతకు నిరసగా ఈనెల 9 వ తేదిన అన్ని కలెక్టరేటు, ఆర్‌డిఒ కేంద్రాల వద్దవైఎస్ఆర్‌సిపి ఆధ్వర్యంలో చేపట్టనున్న అన్నదాన పోరు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సీతారామపురం మండల వైసిపి సీనియర్‌నాయకులు పిసి అల్లూరు రాజు ,నెల్లూరు జిల్లా వైఎస్ఆర్‌సిపి యూత్ వింగ్ పాలగిరి ముద్దు కృష్ణమరాజు పేర్కున్నారు.ఆదివారం సీతారామపురంలో అన్నదాత పోరు పోస్టర్లను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతు వైసిపి కేంద్ర కార్యాలయం ఆదేశాల మేరకు నెల్లూరు జిల్లా వైసిపి అధ్యక్షులు కాకాణి గోవర్ధన్‌రెడ్డి ఉదయగిరి నియోజకర్గం సమన్వయకర్త మేకపాటి రాజగోపాల్‌రెడ్డిల పిలుపు మేరకు సీతారామపురం మండలంలోని వైఎస్ఆర్‌సిపి నాయకులు కార్యకర్తలు పార్టీలకు అతీతంగా రైతులు అన్నదాత పోరు కార్యక్రమంలో పాల్గోని విజయవంతం చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో వైసిపి నాయకులు కఠారి శ్రీనివాసులు, ఏనుగుల రూపేష్, పిడుగు నవీన్, సరస్వతీ నారాయణ,పాలగిరి నవీన్, తదితరులు పాల్గోన్నారు.

## బెస్ట్ టీచర్స్‌కు శుభ అభినందనలు




**ఉదయగిరి, సెప్టెంబర్ 7, ప్రభాతవార్త :** ఉదయగిరి పరిధిలోని కొండాయపాలెం గ్రామ పంచాయతీ సర్పంచ్ సత్తెనపల్లి వరలక్ష్మీ శ్రీరాములు ఉదయగిరి మండలంలోని బెస్ట్ టీచర్స్‌గా సెలెక్ట్ అయిన 15 మంది ఉపాధ్యాయులకు అభినందనలు తెలుపుతూ కొండాయపాలెం గ్రామ పంచాయతీ పరిధిలో ముగ్గురు బెస్ట్ టీచర్స్‌గా నియమించబడడం గర్వకారణం అని, కొండాయపాలెం గ్రామ పంచాయతీ సర్పంచ్ సత్తెనపల్లి వరలక్ష్మీ శ్రీరాములు తెలిపారు. కొండాయపాలెం పంచాయతీ పరిధిలో కొండాయపాలెం ప్రాథమిక పాఠశాలలో పని చేస్తున్న షేక్ హుస్సేన్ భాషా వెంకట్రావుపల్లి హైస్కూల్ నందు పని చేస్తున్న మస్తానయ్య మాసాయిపేట ప్రాథమిక పాఠశాలలో పని చేస్తున్న హాజీరా ముగ్గురుని ఘనంగా సన్మానించారు. మండల విద్యాశాఖ అధికారులు తోట శ్రీనివాసులుకి వెంకటేశ్వర్లుకి అభినందనలు తెలిపారు. పంచాయతీ పరిధిలో విద్య అధిక ప్రాధాన్యతనిస్తున్నామని విద్యా సంబంధిత కార్యక్రమాలలో పూర్తి సహాయ సహకారాలు అందిస్తున్నామని, విద్యాపరంగా పంచాయతీలో ఉండేటటువంటి ఉన్నత, ప్రాథమిక పాఠశాలల్లో పాల్గొని పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు.

## నెల్లూరులో అమ్మ హాస్పిటల్ ఐవీఎఫ్ సెంటర్ ప్రారంభం






**నెల్లూరు వైద్యం , సెప్టెంబర్ 7, ప్రభాతవార్త :** నెల్లూరులోని రామలింగాపురం, ఇరిగేషన్ కార్యాలయం పక్క వీధి, మినీ బైపాస్ వద్ద, నూతన అమ్మ హాస్పిటల్ ఐవీఎఫ్ సెంటర్‌ను ఆదివారం కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సంతానలేమి సమస్యలతో బాధపడుతున్న వారికి గైనకాలజీ సమస్యలు ఉన్న స్త్రీలకు, చిన్న పిల్లలకు ఇక్కడ అత్యాధునిక సౌకర్యాలతో వైద్యం అందుబాటులోకి తెస్తూ అమ్మ హాస్పిటల్ ఐవీఎఫ్ సెంటర్‌ను ప్రారంభించడం సంతోషంగా ఉందన్నారు. పేదలకు తక్కువ ఖర్చుతో వైద్య సేవలందించి మంచి పేరు తెచ్చుకోవాలని ఆసుపత్రి వైద్యులకు సూచించారు. అనంతరం జరిగిన విలేకరల సమావేశంలో చిన్న పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ కేదార్ నాథ్, ప్రముఖ గైనకాలజీ, ఇన్ ఫెర్టిలిటీ వైద్యులు డాక్టర్ దివ్యశ్రీ మాట్లాడుతూ సంతానలేమితో బాధపడుతున్న వారికి ఖచ్చితమైన వైద్యంతో పిల్లలు కలిగేలా భార్య భర్తలకు చికిత్స అందిస్తామన్నారు. ఒక వేళ అలా వీలుకానప్పుడు ఐవీఎఫ్ ద్వారా టెస్టు ట్యూబ్‌లో ఫలదీకరణ చేసి, అక్కడ ఏర్పడిన పిండాన్ని తల్లి గర్భంలో ప్రవేశపెట్టడం ద్వారా వారికి సంతాన ప్రాప్తి కలిగిస్తామన్నారు. స్త్రీలకు సంబంధించిన అన్ని రకాల సమస్యలకు అధునాతన చికిత్స అందిస్తామని తెలిపారు. చిన్న పిల్లలకు సంబంధించిన అన్ని రకాల చికిత్సలు, సర్జరీలు అందుబాటులోకి తెచ్చామన్నారు. తమ ఆసుపత్రిలో 24 గంటలు వైద్య సేవలందిస్తామని వెల్లడించారు. ఎమర్జెన్సీ, ఐసీయూ, ఐవీఎఫ్ ల్యాబ్, అడ్వాన్స్‌డే ఆంద్రాలజీ ల్యాబ్, ఆల్ట్రా సౌండ్ స్కాన్, ఎక్స్‌రే, అన్ని రకాల రక్త పరీక్షలు సామాన్యులకు అందుబాటులో ఉండేలా చేస్తామన్నారు. తమ సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో అధికార, ప్రతిపక్షాలకు చెందిన పలువురు నేతలు, నగరంలోని వైద్యులు పాల్గొన్నారు.

## పిఆర్ ఉద్యోగులు సమస్యల పరిష్కరించండి



**నెల్లూరు కలెక్టరేట్, సెప్టెంబర్ 7, ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ మినిస్ట్రీయల్ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని ఏపిఎన్‌జిజిఓస్ రాష్ట్ర అధ్యక్షులు అలపర్తి విద్యాసాగర్‌ని కలిసి తిరుపతిలో జరిగిన సమావేశానికి పి ఆర్ ఉద్యోగుల హాజరై తమ సమస్యలు పరిష్కరించాలని వినతి పత్రం అందజేసారు. వాటిలో పంచాయతీరాజ్ ఉద్యోగుల కారుణ్య నియామకాలు రికార్డు ల్యాబ్ లైబ్రరీ అసిస్టెంట్ అప్గ్రేడేషన్ ఫైలు త్వరితగతిన చేయాలని పంచాయతీరాజ్ ఉద్యోగుల రాష్ట్ర సంఘాన్ని ఏర్పాటుకు కృషి చేయాలని వినతి పత్రం అందజేసినారు ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ మినిస్టీరియల్ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు అయిన లక్కాకుల పెంచలయ్య కార్యదర్శి వి. దేవ ప్రసన్నకుమార్ ఆర్గనైజింగ్ సెక్రెటరీ ఓ తనూజ్, ఎన్జీవో అసోసియేషన్ మహిళ కో చైర్ పర్సన్ కే అన్నపూర్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఉత్సాహంగా విశ్వోదయ పూర్వ విద్యార్థుల సమ్మేళనం



**కావలి, సెప్టెంబర్ 7, ప్రభాతవార్త:** విశ్వోదయాలో 1975 -76 వ సంవత్సరంలో పదవ తరగతి చదివిన విద్యార్థులు ఆదివారం 50 సంవత్సరముల తరువాత విశ్వదయ బాలుర పాఠశాలలో సిహెచ్ అజయ్ కుమార్ అధ్యక్షతన ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో విశ్వోదయ ఉపాధ్యాయులు బి.మధుసూదనరావును మరియు బి.సుధాకర్ రావు ల కు మెమొంటోలు అందజేసి ఘనంగా సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన అన్నదాత మణి తన ప్రాసతో పూర్వ విద్యార్థులను ఎంతగానో ఆకట్టుకున్నారు. అమెరికా నుండి రాష్ట్ర నుండి రాష్ట్రేయతర ప్రాంతాల నుండి విచ్చేసిన పూర్వ విద్యార్థులు ఉదయం నుండి సాయంత్రం వరకు కోలాహలంతో విశ్వదయ ప్రాంగణం దద్దరిల్లింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ద్వారకానాద చౌదరి తన పాఠశాల అభివృద్ధి గురించి వివరించారు నాటి పూర్వ విద్యార్థి అయిన వై. నారాయణరెడ్డి పాఠశాల అభివృద్ధికి లక్ష రూపాయలు విరాళంగా ప్రకటించారు. దీనికి స్ఫూర్తిగా మరి కొంతమంది విద్యార్థులు ముందుకు వచ్చి విరాళాలు ప్రకటించడం జరిగింది.ఈ కార్యక్రమం సిహెచ్ అజయ్ కుమార్, ఎంవి రామారావు, టంగుటూరి ప్రకాష్, సమాధి విష్ణు ప్రసాద్ ఆధ్వర్యంలో ఘనంగా కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

## రాష్ట్ర వడ్డెర కార్పోరేషన్ డైరక్టర్ బత్తల కిష్టయ్యకు బిజెపి నాయకుల ఘన సన్మానం



**చేజర్ల సెప్టెంబర్ 7 ప్రభాతవార్త :** రాష్ట్ర వడ్డెర కార్పోరేషన్ డైరక్టర్‌గా నియమితులైన బత్తల కిష్టయ్యను చేజర్ల బిజెపి శ్రేణులు ఘనంగా సన్మానించారు.ఆదివారం చేజర్ల మండల కేంద్రంలోని బిజెపి కార్యాలయం నందు పార్టీ సమావేశం నిర్వహించారు. ఈకార్యక్రమంలో ఆయనను శాలువాలు కప్పి సన్మానిం చారు. ఈ కార్యక్రమంలో మండలాధ్యక్షులు గుండాల బాస్కర్‌రెడ్డి, సీనియర్‌నాయకులు వెంకటరామానాయుడు, బిజెవైఎం అధ్యక్షులు కుండా శివారెడ్డి,ఉపాధ్యాక్షులు జగ్గారెడ్డి, కోటేశ్వర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి ప్రతాప్‌రెడ్డి, భద్రయ్య,యానాదిరెడ్డి, ఓర్సు పెంచలయ్య, ఆయనను అభినందించారు.

## తైక్వాండో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిప చేస్తుంది

**బిట్రగుంట సెప్టెంబర్ 7 ప్రభాత వార్త:** బోగోలు మండలం బిట్రగుంట రైల్వే ఇన్స్టిట్యూట్ లో ఇంటర్ నేషనల్ మాస్టర్ ఇ.రవిగన్ ఆధ్వర్యంలో తైక్వాండో విద్యార్థులకు బెల్ట్ టెస్ట్ కార్యక్రమం ఆదివారం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా స్థానిక ఎస్సై ఎన్.ప్రభాకర్ రావు, దగదర్తి ఎస్సై జంపాని కుమార్ మాట్లాడుతూ తైక్వాండో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిప చేస్తుందని క్రమశిక్షణతో నేర్చుకోవాలని అన్నారు. .బిట్రగుంట వాకర్స్ మాజీ గౌరవ అధ్యక్షులు ఎన్.శ్రీనివాసులు యాదవ్, స్వర్జన్ రాజు, రైల్వే పెన్షనర్స్ అసోసియేషన్ కార్యదర్శి గోవిందరాజులు మాట్లాడుతూ వ్యక్తిగతంగా , సామాజికంగానే కాకుండా ప్రభుత్వ, ప్రైవేటు ఉద్యోగాలో అవకాశాలకు తైక్వాండో ఉపయోగ పడుతుందన్నారు. 23 మంది విద్యార్థులకు బెల్ట్ టెస్ట్ నిర్వహించగా వారిలో ప్రతిభను ప్రదర్శించిన 8 మందికి డబుల్ ప్రమోషన్ లభించింది. అనంతరం ముఖ్య అతిథులకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు , వారి తల్లిదండ్రులు , స్థానికులు తదితరులు ఉన్నారు.

## కర్ణాటక సుబ్బారావు నేత్రదానం



**కావలి, సెప్టెంబర్ 07, ప్రభాతవార్త:** ప్రముఖ సంఘ సేవకులు, శ్రీ సత్యసాయి మందిర నిర్వాహకులు, కర్నాటి సుబ్బారావు మరణానంతరం నేత్రదానం చేశారు. వారికి రెడ్ క్రాస్, అభయం, వాసవి క్లబ్ వనిత లెజెండ్స్ సభ్యులుఆదివారం నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా అభయం సేవా సంస్థ నిర్వాహకులు ఇలింద్ర శ్రీవాణి మాట్లాడుతూ కర్నాటి సుబ్బారావు రక్తదాన, నేత్రదాన కార్యక్రమాలకు అండగా నిలిచేవారని పేర్కొన్నారు. వారు గతంలోనే నేత్రదాన వాగ్దాన పత్రాన్ని అందించారని, వారి కోరిక మేరకు అయన కార్నియా లను సేకరించమని తెలిపారు.

## రైతుల పట్ల వైసీపీ మొసలి కన్నీరు



**కోవూరు, సెప్టెంబరు 7 ప్రభాతవార్త :** కూటమి ప్రభుత్వం పరిపాలనలోకి వచ్చిన ఈ ఒకటిన్నర సంవ త్సరాల కాలం లోనే సూపర్ సిక్స్ హామీలను క్రమం తప్పకుండా నెరవేర్చిన విషయం జిల్లాలో వర్గపోరులో ఉన్న వైసీపీ నేతలకు తెలియదా అని టీడీపీ సీనియర్ నాయకులు ఇంతా మల్లారెడ్డి ప్రశ్నించారు. కోవూరు మండలం పడుగుపాడు గ్రామంలో ఆదివారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు పించన్ పెంపుదల, మూడు ఉచిత సిలిండర్లు, మహిళలకు ఉచిత బస్సు, ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు, రైతుకు అన్నదాత సుఖీభవ నిధులు విడుదల చేసిన విషయాన్ని వైసీపీ నేతలు మరిచిపోతే ఎలా అని ప్రశ్నించారు. ప్రతిపక్ష హోదా కావాలని అడుక్కుంటున్న వైసీపీ నేతలు ఆ హోదా ఇచ్చేది ప్రజలే తప్ప ముఖ్యమంత్రి, స్పీకర్ కాదన్నారు. 11 మందికి గెలిపిస్తే ఏ నాడు అయినా అసెంబ్లీ సమావేశాలకు వెళ్లి ప్రజల సమస్యలపై ప్రశ్నించారా అని అడిగారు. గత ఐదేళ్లలో రాష్ట్రంలో అభివృద్ధి ఎక్కడైనా ఉందా అన్నారు. ప్రస్తుతం కోవూరు డెల్టా ప్రాంతమని, ఇటువంటి ప్రాంతాల్లో ఒక బియ్యం దళారి ప్రెస్‌మీట్ పెట్టి యూరియా విషయంలో మొసలి కన్నీరు కార్చడం ఎంతవరకు సబబన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రెండు సీజన్లలో రైతులు కొనుగోలు కేంద్రాలకు తోలిన ధాన్యానికి రెండు రోజుల్లోనే నిధులు వారి ఖాతాల్లో జమ కాలేదా అని ప్రశ్నించారు. గత వైసీపీ ప్రభుత్వంలో కొనుగోలు కేంద్రాలకు ధాన్యం తోలిన రైతులు ఆరు నెలల వరకు ఆ డబ్బులు కోసం అధికారుల చుట్టూ తిరగలేదా అని ఈ సందర్భంగా ఆయన ప్రశ్నించారు. ప్రస్తుతం ఈ లేట్ రబీ సీజన్ అయినా శాసనసభ్యురాలు, ఎంపీలు కలిసి సంబంధిత అధికారులను కొనుగోలు కేంద్రాల విషయంలో చర్చిస్తూనే ఉన్నారన్నారు. ఇప్పటికే కోవూరు డెల్టాలో 50 శాతం కోతలు కూడా పూర్తయ్యాయన్నారు. ప్రతిపక్ష హోదా కోరుతున్న ఈ వైసీపీ నేతలు ధాన్యం కొనుగోలు కేంద్రాల విషయంలో కనీసం తహసీల్దార్‌కు వినతిపత్రం ఇచ్చారా అని ప్రశ్నించారు. కేవలం ప్రభుత్వాన్ని, ముఖ్యమంత్రిని విమర్శించడమే తప్ప ఈ వైసీపీ నేతలకు రైతుల పట్ల చిత్తశుద్ధి ఉందా అని ప్రశ్నించారు. ఇప్పటికైనా వారు తమ తీరు మార్చుకోకపోతే రానున్న ఎన్నికల్లో ప్రజలు మరలా బుద్ధి చెబుతారన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నాయకులు జెట్టి మదన్‌రెడ్డి, సీహెచ్ పెంచలయ్య, సీహెచ్ చిన్నయ్య, డి. శ్రీనివాసులు నాయుడు, వి. రాధాకృష్ణ, సూరిశెట్టి శ్రీనివాసులు, బత్తల రమేష్ యాదవ్, మసూద్, ఫిరోజ్‌ఖాన్, శ్రీనివాసులు యాదవ్, తదితరులు ఉన్నారు.




## సేవ అంటేనే వీపీఆర్ దంపతులు





**కోవూరు, సెప్టెంబరు 7 ప్రభాతవార్త :** సేవే పరమావధిగా రాజకీయాలకు రాక మునుపు నుంచే ప్రజలకు సేవ చేస్తున్న వేమిరెడ్డి దంపతులు రాజకీయ రంగ ప్రవేశం చేసిన తర్వాత మరింత విస్తృతంగా సేవా కార్యక్రమాలు చేస్తున్నారని టీడీపీ నాయకులు పేర్కొన్నారు. కోవూరు మండలం పెద్ద పడుగుపాడు పంచాయతీ పరిధిలో ఆదివారం వీపీఆర్ ఫౌండేషన్ ద్వారా నూతన వాటర్ ప్లాంట్ ఏర్పాటుకు శంకుస్థాపన కార్యక్రమాలను సాంప్రదాయబద్దంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు నేతలు మాట్లాడుతూ వేమిరెడ్డి దంపతులను అడిగిన వెంటనే వాటర్ ప్లాంట్లు, ట్రై సైకిళ్లు, ఇటీవల క్యాన్సర్ స్క్రీనింగ్ టెస్టులు కూడా మహిళలకు చేయించడం జరిగిందన్నారు. అటువంటి వారిని ఎన్నుకోవడం నెల్లూరు జిల్లా ప్రజలతో పాటు కోవూరు ప్రజానీకం చేసుకున్న అదృష్టం అన్నారు. అంతకుముందు పోలేరమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి సాంప్రదాయబద్దంగా శంకుస్థాపన కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నాయకులు జెట్టి మదన్‌రెడ్డి, సీహెచ్ పెంచలయ్య, సీహెచ్ చిన్నయ్య, డి. శ్రీనివాసులు నాయుడు, వి. రాధాకృష్ణ, సూరిశెట్టి శ్రీనివాసులు, బత్తల రమేష్ యాదవ్, మసూద్, ఫిరోజ్‌ఖాన్, శ్రీనివాసులు యాదవ్, తదితరులు ఉన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన మాలేపాటి



**కావలి, సెప్టెంబర్ 7, ప్రభాతవార్త:** పట్టణంలోని ఆర్.ఎస్.ఆర్ కళ్యాణ మండపం నందు షేక్ మహబూబ్ బాషా కుమారుడు, ఉపాధ్యాయులు షేక్ మునీర్ జాన్ కుమార్తెల వివాహ వేడుక ఆదివారం ఎంతో వైభవంగా, కన్నుల పండుగగా జరిగింది ఈ వివాహ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర ఆగ్రో ఇండస్ట్రీస్ డెవలప్మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ చైర్మన్ మాలేపాటి సుబ్బానాయుడు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించడం జరిగింది మరియు తెలుగుదేశం పార్టీ తెలుగు రైతు జిల్లా ఉపాధ్యక్షులు బొట్లగుంట శ్రీహరి నాయుడు, షేక్ సలీం పట్టణంలోని పలువురు ప్రముఖులు తదితరులు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించడం జరిగింది.

## అట్టహాసంగా గొలగమూడి వెంకయ్యస్వామి సన్నిధికి పాదయాత్ర



**నెల్లూరు, సెప్టెంబరు 7, ప్రభాతవార్త-విద్య :** బాలాజీ నగర్ చివర పద్మావతి నగర్‌లో ఉన్న శ్రీసాయిదర్బార్ అద్దాల మందిరంలో శ్రీసాయి మాలధారణ మండల దీక్ష శిరిడీ యాత్ర సందర్భంగా ఆదివారం శ్రీసాయిదర్బార్ నుండి గొలగమూడి భగవాన్ శ్రీవెంకయ్యస్వామి సన్నిధికి 350 మంది సాయి స్వాములు,సాయి భక్తులు ,వెంకయ్య స్వామి భక్తులు శ్రీసాయినామ సంకీర్తనతో, ఓం నారాయణ ఆది నారాయణ నామ సంకీర్తనతో, సాయిబాబా జెండాలతో పాదయత్రని అట్టహసంగా చేపట్టారు. గొలగమూడి చేరిన తర్వాత వెంకయ్య స్వామి దేవస్థానం చుట్టూ ప్రదక్షిణ చేశారు. అనంతరం శ్రీసాయిదర్బార్ మందిరం తరపున భగవాన్ శ్రీ వెంకయ్య స్వామి వారికి పట్టు వస్త్రములు,పూల మాలలు,పండ్లు సమర్పించారు.ఈ పాదయాత్ర లో చైర్మన్ మధు సాయి, పాబోలు రామ సుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఏపీఆర్ఎస్ఏ జిల్లా అధ్యక్షులుగా అల్లంపాటి



- ఏకగ్రీవంగా ఏపీఆర్ఎస్ఏ జిల్లా కార్యవర్గ ఎన్నిక - కార్యదర్శిగా ఎడ్ల నాగేశ్వరరావు

**నెల్లూరు కలెక్టరేట్, సెప్టెంబర్ 7, ప్రభాతవార్త :** రెవెన్యూ శాఖకు సంబంధించి ప్రధాన ఉద్యోగ సంఘమైన ఆంధ్రప్రదేశ్ రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ (ఏపీఆర్ఎస్ఏ) జిల్లా శాఖ ఎన్నికలు ఆదివారం ఏకగ్రీవంగా ముగిశాయి. కలెక్టరేట్ ఆవరణంలోని ఏపీఆర్ఎస్ఏ జిల్లా శాఖ కార్యాలయంలో ఎన్నికల ప్రక్రియ



నిర్వహించారు. ఏపీఆర్ఎస్ఏ తిరుపతి జిల్లా శాఖ అధ్యక్షులు అయిన ఎస్. శివప్రసాద్ ఎన్నికల అధికారిగా కార్యదర్శి పి. గోపీనాథ్ రెడ్డి సహాయ ఎన్నికల అధికారిగా వ్యవహరించారు. ఇక ఏపీ ఆర్ ఎస్ ఏ రాష్ట్ర కార్యదర్శి ఎం. అశోక్ రెడ్డి ఎన్నికల పరిశీలకులుగా వ్యవహరించారు. జిల్లా శాఖలోని పోస్టులన్నింటికీ ఒక్కొక్కరే నామినేషన్ దాఖలు చేయడంతో మొత్తం జిల్లా కార్యవర్గ ఎన్నిక ఏకగ్రీవంగా ముగిసినట్లయింది.

## ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డిని కలిసి కృతజ్ఞతలు తెలిపిన రాష్ట్ర కార్యదర్శి పెర్నెటి కోటేశ్వర రెడ్డి



**నెల్లూరు రూరల్, సెప్టెంబర్ 7, ప్రభాతవార్త :** నెల్లూరు రాంజీ నగర్ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నగర నియోజకవర్గ కార్యాలయంలో వైఎస్ఆర్సిపి రాష్ట్ర పరిశీలకునిగా నియమితులైన వైసిపి రాష్ట్ర కార్యదర్శి పెర్నెటి కోటేశ్వర రెడ్డి.. వైఎస్ఆర్సిపి నెల్లూరు సిటీ ఇంచార్జ్ ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డిని కలిసి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డితో పాటు పలువురు వైసీపీ నేతలు కోటేశ్వర రెడ్డికి అభినందనలు తెలియజేశారు. వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాలతో సర్వేపల్లి, ఆత్మకూరు నియోజకవర్గాల రాష్ట్ర పరిశీలకునిగా నన్ను నియమించడం ఎంతో సంతోషంగా ఉందని పేర్నేటి కోటేశ్వర్ రెడ్డి తెలిపారు. వైయస్ జగన్మోహన్ రెడ్డి అదేశానుసారం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేస్తానని హామీ ఇచ్చారు. ఈ రాష్టంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకువచ్చి మళ్లీ ఈ రాష్ట్రానికి వైఎస్ జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రిని చేసుకుంటామని తెలిపారు.

## ఏకగ్రీవంగా ఎన్నికలు జరగడం ఓ శుభ పరిణామం

### - అల్లంపాటి పెంచలరెడ్డి

**నెల్లూరు కలెక్టరేట్, సెప్టెంబర్ 7, ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్ రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్, శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా శాఖకు ఏకగ్రీవంగా ఎన్నికలు జరగడం ఓ శుభ పరిణామని ఆదివారం జరిగిన ఎన్నికల ప్రక్రియలో ఏకగ్రీవం అనేది రెవెన్యూ ఉద్యోగుల అందరి విజయం. ఈ ఎన్నికలు నెల్లూరు జిల్లాలోని రెవెన్యూ ఉద్యోగుల ఐక్యతకు, పరస్పర విశ్వాసానికి నిదర్శనంగా, ఈ ఎన్నికలు ఏకగ్రీవం అనేది ఒక ఫలితం కాదు. ఒక ప్రకటన నెల్లూరు జిల్లాలో రెవెన్యూ ఉద్యోగుల మధ్య విభజనకు తావు లేదు అనే ప్రకటన, ఏకగ్రీవం అనేది ఒకరి విజయం కాదు ఇంకొకరు నీ పక్కన నేనున్నాను అని జిల్లాలోని రెవెన్యూ ఉద్యోగులు మిత్రులుగా, శ్రేయోభిలాషులుగా ఇచ్చిన హామీ. భరోసా కానీ ఒక్కటి మాత్రం నిజం. ఈనాటి ఈ ఐక్యత ఈరోజు ఎన్నిక కాబడిన నూతన కార్యవర్గ తక్షణ గెలుపు ను ఇచ్చి సరి పెట్టుకోక దీర్ఘకాలిక విజయాన్ని కూడా తప్పక ఇస్తుందని విశ్వసిస్తున్నానన్నారు. లక్ష్యం ఒకటే రెవెన్యూ ఉద్యోగుల గౌరవం, హక్కులు, భవిష్యత్తు! ఇక ముందు కూడా, ఈ ఐక్యత రెవెన్యూ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి, హక్కుల సాధనకి మార్గదర్శకంగా నిలవాలని కోరుకుంటూ. నెల్లూరు జిల్లా ఎన్నికలను ఎంతో నిబద్ధతతో నిర్వహించిన తిరుపతి జిల్లా ఏపీ ఆర్ ఎస్ ఏ రాష్ట్ర కార్యదర్శి ఎం అశోక్ రెడ్డికి, జిల్లా అధ్యక్షులు శివ ప్రసాద్ కి, జిల్లా కార్యదర్శి గోపీనాథ్ రెడ్డికి నెల్లూరు జిల్లా రెవెన్యూ ఉద్యోగుల పక్షాన ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేరచుకుంటు న్నానన్నారు. పెద్ద మనసుతో, నమ్మకంతో ఎప్పటికప్పుడు నాకు సలహాలు ఇస్తూ, మార్గదర్శక నన్ను నడిపిస్తూ రెండోసారి నెల్లూరు జిల్లా అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎంపిక అయ్యేందుకు కారణమైన రాష్ట్ర అధ్యక్షులు బొప్పరాజు వెంకటేశ్వర్లుకి శిరస్సు వంచి నమస్కారాలు తెలియపరచుకుంటూ..మరలా నన్ను జిల్లా అధ్యక్షుడిగా ఎన్నుకున్న నెల్లూరు జిల్లా రెవెన్యూ ఉద్యోగులందరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలియపరుచుకుంటున్నానని



అల్లంపాటి పెంచలరెడ్డి తెలిపారు.